# ఆ కథ



కశింకోట ప్రభాకరదేవ్

దీర్ఘంగా ఆలోచించి, ఒక నిర్ణయానికి వచ్చేడు రాఘవేంద్రరావ్. కాలుతున్న సిగరెట్ ను సగంలోనే యాష్ ట్రేలో పడేసి, కుర్చీలో నుండి లేచి నిలబడ్డాడు.

వంటింట్లో భార్య పంకజం గిన్నెల్ని సర్దుతుంది. ఆమెకీ విషయం తెలియకూడదు. తెలిస్తే నానా గొడవ చేస్తుంది. అసలే అనుమానపు మనిషి !

టేబులుమీద నున్న ఉత్తరాన్ని తీసి, జాగ్రత్తగా మడతపెట్టి, పేంటు జేబులో వుంచాడు.

రాఘవేంద్రరావ్ బేంకులో క్యాషియర్. రెండేళ్ళ క్రిందటే పెళ్ళయింది, పంకజంతో. ఇద్దరిదీ అన్యోన్య దాంపత్యం అయితే, పంకజం వట్టి అనుమానపు మనిషి. భర్త ఏ ఆడదానితోనైనా మాట్లాడితే భరించలేదు. అందుచేతనే 'సుధ' విషయం భార్యకు ఎంతమాత్రం తెలియకుండా జాగ్రత్తపడ్డాడు రాఘవేంద్రరావ్.

'సుధ' రాఘవేంద్రరావుకు పెన్ ఫ్రెండ్.

నెలకు కనీసం రెండు మూడు ఉత్తరాలన్నా వ్రాస్తుంది. ఆమె వ్రాసిన ఉత్తరాల్లో అక్షరాలు ముత్యాల్లాగ వుంటాయి. ఎంతో అభిమానంగా, ఆత్మీయంగా ఉత్తరాలు వ్రాస్తుంటుంది.

అందుకనే, సుధ అంటే రాఘవేంద్రరావ్‌కు ఎంతో యిష్టం. ఆమె వుత్తరాల్ని పదే పదే చదువుకొంటూ మురిసిపోతుంటాడు. అయితే, ఈ విషయం భార్యకు తెలియకుండా జాగ్రత్త పడ్డాడు.

తనకు వో గర్ల్‌ఫ్రెండ్ వుందని తెలిస్తే భార్య మూడో ప్రపంచ యుద్ధాన్ని ప్రకటిస్తుందని రాఘవేంద్రరావ్ భయం.

బీరువాలోనుండి పర్సు తీసి జేబులో పెట్టుకున్నాడు.

''పంకజం ! అలాగ బజార్లోకెళ్ళి యిప్పుడే వస్తాను'' అన్జెప్పి బయటపడ్డాడు

పోస్టాఫీసు రోడ్డుమీదనుండి వెళ్తుంటే 'సుధ' వుత్తరం గుర్తుకువచ్చింది. క్రిందటిసారి వుత్తరంలో 'తను బియ్యే పరీక్షకు వెళ్ళడం లేదంటూ' వ్రాసింది. కారణం ఏమిటని ప్రశ్నించాడు. ఆర్థిక సమస్యలంటూ వ్రాసింది.

ఆ జవాబుకు రాఘవేంద్రరావ్ చాలా నొచ్చుకున్నాడు. 'సుధ' పరీక్షకు వెళ్ళాలి. అందుకు, తను సహాయం చెయ్యాలి. తనకు వున్న ఒక్కగానొక్క గర్ల్‌ఫ్రెండ్‌కు సాధ్యమయినంతగా హెల్పు చెయ్యాలి.

రాఘవేంద్రరావ్‌లో వుమన్ సింపతీ ప్రారంభ మయింది. 'సుధ'కు పరీక్ష ఫీజు కట్టాలని నిశ్చయించుకున్నాడు.

పోస్టాఫీసుకు వెళ్ళి, ఎమ్. ఓ. ఫారం తీసుకున్నాడు. ఫారం నింపుతుంటే రామారావ్ వచ్చేడు. ''ఎక్కడికిరోయ్ ఎమ్. ఓ. ?'' అని నవ్వుతూ ప్రశ్నించాడు.

రామారావ్ రాఘవేంద్రరావుకు బాల్య స్నేహితుడు.

''మా ఫ్రెండ్‌కి.'' రాఘవేంద్రరావ్ జవాబు చెప్పేడు.

''ఫ్రెండ్‌కా ? ఎవర్రా... ? !''

''సుధ అని నా గర్ల్ ఫ్రెండ్...''

''వాట్ ? ... గర్ల్ ఫ్రెండా ?''

''అవున్రా. పరీక్ష ఫీజు కట్టలేక, పరీక్షకు వెళ్ళనంటూ వ్రాసింది. అందుకని, నేను పంపిస్తున్నాను.''

రాఘవేంద్రరావ్ మాటలకు రామారావు ముఖంలో రంగులు మారేయి.

''నీ ఫ్రెండ్ వూరు కాకినాడ కదూ ?''

''అవున్నా నీక్కూడా తెలుసా?'' రాఘవేంద్రరావు ఆశ్చర్యపోతూ అడిగాడు.

ఫక్కుమంటూ నవ్వేడు రామారావ్.

''నువ్వొట్టి పూల్‌విరా'' అన్నాడు.

''సుధ నీ గర్ల్ ఫ్రెండ్ అన్నావ్. సుధ ఆడది కాదు మగాడు. పూర్తి పేరు సుధాకర్. నీలాంటి వాజమ్మలను బోల్తా కొట్టించి, డబ్బు లాగడానికి 'సుధ' అంటూ ఆడ పేరుతో తెలివిగా వ్యవహరిస్తున్నాడు.''

రామారావ్ మాటలకు నీరుకారిపోయాడు రాఘవేంద్రరావ్.

''ఇదంతా నీకెలాగ తెలుసు?'' అనుమానంగా చూశాడు.

''నేనూ నీలాగే ఓసారి బోల్తా పడ్డాను. ఏదో పనిమీద 'కాకినాడ' వెళ్ళి, వాళ్ళింటికి వెళ్ళేసరికి గుట్టు బైటపడింది.'' ●


# స్నేహితురాలికి మీనా చేసిన సహాయం.




రోజుకు రెండుసార్లు న్యూట్రామూల్ తీసుకునే అలవాటువలన లాభిస్తుంది చివరికి. అందుకే దేశమందంతటా వేనకి వేలమంది బలాన్నిచ్చే న్యూట్రామూల్ వాడడం మొదలెట్టారు.

న్యూట్రామూల్‌లో బలవర్ధకమైన, మీగడగల అమూల్ పాలతోబాటు అసలైన కోకో, మాల్ట్,

ఖరీదులో తక్కువ! న్యూట్రామూల్ 500 గ్రాముల డబ్బా ధర కేవలం రూ. 12.21 స్థానిక పన్నులు, సెంట్రల్ సేల్స్‌ట్యాక్ మరియు రవాణా ఛార్జీలు అదనం.

మీనాకే గాదు ఇంకా మరెందరికో న్యూట్రామూల్ అంటే ఎంతో యిష్టం.




అమూల్ వారి న్యూట్రామూల్

కప్పు కప్పుతో మీకు బలం వచ్చు!

daCunha/N/2 LTel/R-1